సీరియల్ కథ



# వసంతం వచ్చింది!!

★

(గత సంచిక తరువాయి)

* రచన : "శ్రీ కేశ్" *

పచ్చగా మగాళ్ళతో పైలా పచ్చీసు వయస్సులో ఎన్నో తిరుగుళ్ళు. ఆ సంఘాన్ని, సమాజాన్ని కాదని తిరిగాను. తాత్కాలికమైన ఆనందంకొరకు నాజీవితాన్ని బలి ఇస్తున్నాను. ఈ శాస్తి నాకు జరుగవలసిందే. కనీసం ఈతనువు చలించే ముందన్న ఒక మంచిపని చేస్తాను అనుకుంటూ శోకతప్తహృదయంతో వెళ్ళి కారులో కూర్చుండి స్టార్టు చేసింది.

'పల్లవి దయచేసి నే చెప్పేది విను... నేను వసంత్ గురించి ఏదైతే నీకు చెప్పానో అదంతా అబద్ధం. కల్పన. నేను వసంత్ అందాన్ని అతని ప్రవర్తననే ఆకర్షింపబడి నేను అతన్ని కోరాను. ఎందరినో కోరాను. అనుభవించాను. అందుకు ప్రతిఫలంగా నరకాన్ని ఇపుడు అనుభవిస్తున్నాను. మనం పాపంచేస్తే యేదో లోకంలో శిక్ష వేస్తాడు అనేది అబద్ధం. ఆ జీవుడు ఆజన్మలోనే ఆ లోకంలోనే శిక్షలు వేస్తాడు. నేను వసంత్‌ను కోరితే నన్ను తృణీకరించాడు. నాకు ఎన్నోవిధాల నచ్చచెప్ప ప్రయత్నించాడు. నాకు మనసిచ్చినది అన్నాడు. నన్ను ఈపని మానమన్నాడు. కాని నేను వినలేదు. అతనికి దగ్గరిదగ్గరికి వెళ్ళాను. అతను దూరందూరం జరిగాడు. చివరకు పగబట్టాను. అందుకు నాందిగా నాలో విషబీజాన్ని నాటాడు. వసంత్‌ను ఆవిషంతో చంపాలని ఘోరమైన మనఃశాంతి లేకుండా, నన్ను క్షమించు అని నాదగ్గరికివచ్చి నా కోరిక తీర్చాలని అనుకొన్నాను. కాని....కాని ... నా కోరికకు నేనే బలియై, ఇదిగో ఈ విషాన్ని తిని మరణిస్తున్నాను అని ఖాళీ పాయిసన్ సీసాను ఇచ్చింది. పల్లవి నేను చెప్పిందంతా మరిచిపో. వసంత్ మనసు నిర్మలమై, పవిత్రమైనది. అందులో నీకు ఒక్కదానికే చోటుంది. అత్యంతసుఖంగా ఉండు. ఈ దుర్మార్గురాలిని ఎపుడైనా ఒక్కసారి జ్ఞప్తికి తెచ్చుకొని రెండు కన్నీటి బిందువులు విడుచి.... ఆబ్బా..... అంటూ తల వాల్చింది వాసవి.

అచేతనురాలై, కళేబరాన్ని పట్టుకొని అలాగే నిశ్చేష్టురాలై ఉండిపోయింది పల్లవి.

* * *

'వసంత్ తయారైనావా, నరశింహం అక్కడ వెళ్ళ గడియ సమీపిస్తుంది, త్వరగా తయారుకండి' అంటూ ఎంత హడావిడిగా వచ్చాడో అంత హడావిడిగా దశరథ రావు. రాజశేఖరం, రామ్‌గోపాల్‌వద్దకు వెళ్ళాడు జగన్నాథం.

'అవును నరశింహం, మా వదినను చూపియ్యలేదేమిరా?'

'ఏంటి నువ్వోటి. పెళ్ళి అయిన తరువాత చూస్తువు గాని, మేకప్ త్వరగా చేసుకో.'

'సరేరా' అంటూ దుస్తులు సవరించుటలో లీనమైనాడు వసంత్.

* * *

'నాన్నా. నేను ఈ పెళ్ళి చేసుకోను.'

'ఎందుకు?'

బావకు అన్యాయం చేస్తున్నాను. బావ పల్లవిని ప్రేమించాడు, వారిద్దరికి పెళ్ళి చేయండి. అసలు నన్ను ఎందుకు బ్రతికించారు. పాపిష్టిదాన్ని' అంటూ ఏడుస్తుంది రాగిని.

'అమ్మా, ఏడవకమ్మా! నీ ఊహల కనుగుణంగానే నేను పెళ్ళి జరిపిస్తాను సరా....! వసంత్ బుద్ధిమంతుడు, మంచివాడు. అతనిస్నేహం దొరకడం మన అదృష్టం. అతను పెళ్ళికూతురును తీసుకొనిరమ్మని పిలుస్తున్నాడు పద లే' అంటూ లేపి పెళ్ళికూతురుతో నడిచాడు జగన్నాథం.

* * *

పెళ్ళి కుమారుళ్ళు, కూతుర్లు వారివారి పీటలపై కూర్చున్నారు. వారిమధ్యన ఒక గుడ్డ అడ్డంగా పట్టుకున్నారు.

వసంత్‌కు నరశింహం భార్యని చూడాలని తహతహ ఉంది.

నరశింహం సాదాగా పెళ్ళికుమారుని దృష్టిలో ఉన్నాడు.

కొంతతడవైనతరువాత మాంగల్యధారణకు మంత్రాలు వళ్ళిస్తూ అడ్డంగా ఉన్న గుడ్డ తీసివేసారు.

వసంత్ తన కళ్ళను ముందుకు త్రిప్పి 'పల్లవి' అని ఆశ్చర్యంతో ప్రక్కకు చూడగా, నరశింహం ముందు రాగిన్ని వసంత్ ఆశ్చర్యంతో సతమతమౌతున్నాడు. కాని అయ్యవాళ్ళు కాని ఏమి పట్టనట్లు మంత్రాలను వళ్ళిస్తున్నారు.

వసంత్‌లాంటి పరిస్థితిలోనే రాగిని ఉంది....కాని వారి వారి హృదయాల్లో తృప్తి తొంగి చూస్తున్నది.

బావకు కోరుకున్నది చేరువుగా వస్తుంది అనే తృప్తి రాగిని హృదయంలో మెదిలాయి.

'ఏనాటినుండో లోలోన రాగినిపైన ఉన్న కోరిక నెరవేరుతున్నదనే తృప్తి నరశింహం మదిలో మెదిలాయి.

పల్లవిని వసంత్ తలచుకుంటూ. వసంత్‌ను పల్లవి తలచుకుంటూ అవ్యక్తమైన ఆనందాన్ని అనుభవిస్తున్నారు'

'ఆహా! నరశింహం ఎంత గొప్పవాడు, త్యాగశీలి, ఇలాంటి వాళ్ళుండి నిస్వార్థంతో ముందుకువస్తే ఈ దేశంతో నూటికి నూరుపాళ్ళు వీరేశలింగంగారి ఆశయాలు ఫలిస్తాయి' అని వసంత్ అనుకుంటూ అతనిపై ఒకవిధమైన పూర్వభావ మేర్పరుచుకున్నాడు.

మాంగల్యం ముడివేస్తూ, పల్లవివైపుచూపి కూర్చుంది, వసంత్ చిరునవ్వుతో కొంటెచూపులు చూపాడు పల్లవి వైపు.

ఆ చూపులకు పల్లవి హృదయం వికసించి విరబూసింది వారివారి హృదయాల్లో పులకరించేలా జల్లులు వెళ్ళి విరిసాయి.

అందం జీవితాల్లో తొలివసంతం మళ్ళీ విరిసింది.

(సమాప్తం.)

USE ALWAYS.........

Ramu®

VESTS

4964-80

ISI

FINE

Noble®

KNIT-WEAR

Mfrs

Phone: 22012

Ramu Hosieries : : Lakshminagar-TIRUPUR-638 602.